'యాదాద్రి'ని సందర్శించిన రాజన్న ఆలయ అధికారుల బృందం

యాదాద్రి ఆలయ ప్రొటోకాల్ అధికారులతో సమావేశమైన వేములవాడ రాజన్న ఆలయ అధికారుల బృందం సభ్యులు

వేములవాడ, ఫిబ్రవరి 17: యాదాద్రి ఆలయాన్ని శనివారం రాజన్న ఆలయ అధికారుల బృందం సభ్యులు సందర్శించారు. యాదాద్రిలో స్వామివారి బ్రేక్ దర్శనానికి అధికారులు అమలు చేస్తున్న విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి ప్రొటోకాల్ విభాగం ఏఈవో రామ్మోహన్, పర్యవేక్షకులు శ్రావణ్‌కుమార్, రాజన్‌బాబు, నరేశ్‌తో సమావేశమై పలు విషయాలపై అధ్యయనం చేశారు. ఆలయంలో ఉదయం 9నుంచి 10గంటల వరకు, సాయంత్రం 4నుంచి 5గంటల వరకు బ్రేక్ దర్శనం అమలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కొక్కరికి రూ.300చొప్పున ఉదయం, సాయంత్రం వేళలో 1,500మంది చొప్పున మొత్తం రోజుకు మూడు వేల మందిని బ్రేక్ దర్శనానికి అనుమతిస్తున్నామని తెలిపారు. ఉత్తరద్వారం ప్రత్యేక క్యూలైన్ ద్వారా భక్తులకు ఇబ్బందులు లేకుండానే బ్రేక్ దర్శనంలో వీఐపీలు స్వామివారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. బ్రేక్ దర్శనంలో భక్తులు కేవలం పది నిమిషాల్లో స్వామివారిని దర్శించుకునే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. ఇక్కడ రాజన్న ఆలయ అధికారులు ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, నాగుల మహేశ్‌గౌడ్, ఏఈవో నాగరాజు, తదితరులు ఉన్నారు.

బెదిరింపులకు పాల్పడిన ఒకరి అరెస్ట్

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 17: భూతగాదాల్లో బెదిరింపులకు పాల్పడిన ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ రఘుపతి శనివారం వెల్లడించారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన సిరిగిరి రమేశ్ ముష్టిపల్లిలో 320గజాల భూమిని అదే కాలనీకి చెందిన సిరిగిరి సురేశ్‌కు 2015లో విక్రయించగా, వేములవాడలో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఈ క్రమంలో సదరు భూమిని తంగళ్లపల్లికి చెందిన తక్కల్ల అశోక్‌కు రమేశ్ రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ విషయం తెలుసుకున్న సురేశ్, తనకు విక్రయించిన భూమిని తిరిగి ఎలా అమ్ముతావని అడిగాడు. దీంతో తనను చంపుతానని రమేశ్ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సురేశ్ ఠాణాలో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ చెరుకు పూర్ణిమా, W/o తిరుపతి, మారుపాక గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన (i) రేకుల ఇల్లు H.No. 2-46/A/B (భాగం) మరియు దీని యొక్క భాశీస్థలం కలిపి దీని యొక్క విస్తీర్ణం: 665.50 చ॥గ॥, (ii) H.No. 2-46/A/B (భాగం) యొక్క భాశీస్థలం దీని యొక్క విస్తీర్ణం: 605 చ॥గ॥, మారుపాక గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికీ అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 17-02-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పెన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

BUILDING FOR SALE

★గోదావరిఖని జిఎం ఆఫీస్ కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు. ఇంటి ఓనర్ సెల్ నెంబర్: 7382437207
NTK-317412

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

NAME CHANGE

★Gundla Pushpalatha W/o Gundla Venkatesham, H.No. 12-10-46, Sardar Nagar, Sircilla Town, Rajanna Sircilla Dist. My Name was changed as Gunda Pushpalatha W/o Gunda Venkatesham
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
FOR SALE
EDUCATION
TO-LET
HEALTH CARE
REAL ESTATE
AUTO MOBILES
BUSINESS OFFER
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో మొక్క నాటుతున్న కొండూరి రవీందర్‌రావు, తోట ఆగయ్య, ఆకునూరి శంకరయ్య, నాయకులు

గంభీరావుపేట: తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ కరుణ, జడ్పీటీసీ విజయ, నాయకులు

ఎల్లారెడ్డిపేట: వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, నాయకులు, ప్రజాప్రతినిధులు

వేములవాడ: రాజన్న సన్నిధిలో కోడె మొక్కు చెల్లించుకుంటున్న నాయకులు

శతమానం భవతి

● ఘనంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ● బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంబురాలు ● మొక్కలు నాటి.. రక్తదానం చేసిన పార్టీ శ్రేణులు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మొక్కలు నాటి.. కేక్‌లు కోసి.. దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేసి.. స్వీట్లు పంచిపెట్టి సంబురాలు జరుపుకొన్నారు. పలువురు కార్యకర్తలు రక్తదానం చేసి ప్రగతి ప్రదాతపై అభిమానం చాటుకున్నారు. నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో బాగుండాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

– వేములవాడ/ సిరిసిల్ల టౌన్/చందుర్తి ఎల్లారెడ్డిపేట/బోయినపల్లి/రుద్రంగి/ గంభీరావుపేట/వేములవాడ రూరల్/ ముస్తాబాద్/ఇల్లంతకుంట/ వీర్నపల్లి/ సిరిసిల్ల రూరల్/కోనరావుపేట, ఫిబ్రవరి 17

● జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం తెలంగాణ భవన్ ఎదుట మొక్కలు నాటారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు సిఖిందర్ ఆధ్వర్యంలో రగుడు శివారులోని పంటపొలాల్లో కేసీఆర్ కటౌట్‌తో వేడుకలు జరుపుకొన్నారు. బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మ్యాన రవి, సత్తార్, కల్లూరి రాజు, మీరాల భాస్కర్‌యాదవ్, కుంబాల మల్లారెడ్డి, దిడ్డి రాజు, అగ్గిరాములు, కమలాకర్, తుమ్మ రాజు, బండారి శ్యాం, వెంగళ శ్రీనివాస్, బైరి ప్రభాకర్, చేరాల స్వాతి, కొక్కుల ఆంజనేయులు, మామిడాల రమణ, చాంద్‌పాషా, రిక్కుమల్ల సంపత్ పాల్గొన్నారు. అలాగే కశ్మీర్‌లోయలోని చందన్‌వాడీలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్ బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. పర్యాటకులకు స్వీట్లు పంపిణీ చేశారు. వేడుకల్లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ ఉన్నారు.

● వేములవాడ రాజన్న ఆలయంలో స్వామివారికి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో కోడె మొక్కు చెల్లించారు. అనంతరం ఆలయం ఎదుట కేక్ కట్ చేశారు. వేడుకల్లో ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థం మాధవి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, పొలాస నరేందర్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, యాచమనేని శ్రీనివాసరావు, నరాల శేఖర్, గోలి మహేశ్, కోఆప్షన్ సభ్యులు బబూన్, నాయకులు రామతీర్థపు రాజు, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, సలీం, కందుల క్రాంతి కుమార్, భాస్కర్ రావు, కుమ్మరి శ్రీనివాస్, ముద్రకోల వెంకటేశం తదితరులు ఉన్నారు. అలాగే మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత ఈర్లపల్లి రాజు సహకారంతో ఏరియా దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేసినట్లు ట్రస్ట్ నిర్వాహకుడు మధుమహేశ్ తెలిపారు.

సిరిసిల్ల రూరల్: మండెపల్లిలోని వృద్ధాశ్రమంలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మానస, మండలాధ్యక్షుడు రాజన్న, నాయకులు

● బోయినపల్లి మండలం కొదురుపాకలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటి.. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేయగా, ప్రభుత్వ దవాఖానలో పలువురు యువకులు రక్తదానం చేశారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ కొనకటి నాగయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి, నాయకులు కొనకటి లచ్చిరెడ్డి, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, గుంటి శంకర్, నల్లగొండ అనిల్‌కుమార్, ఆరెపల్లి రాజు, ఈడుగు స్వామి ఉన్నారు.

● ఎల్లారెడ్డిపేటలోని సాయిబాబా ఆలయంలో ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. కేసీఆర్ నిండునూరేండ్లు బాగుండాలని బొప్పాపూర్ నుంచి వేములవాడ రాజన్న ఆలయం వరకు ఎంపీటీసీ ఇల్లెందుల గీతాంజలి పాదయాత్ర చేశారు. బీఆర్ఎస్‌వీ నాయకుడు ల్యాగల సతీశ్‌రెడ్డి బొప్పాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు 70ప్లేట్లు వితరణ చేశారు. వేడుకల్లో సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఉన్నారు.

● గంభీరావుపేటలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్ రావు, కమ్మరి రాజారాం, వెంకటియాదవ్, గంధ్యాడపు రాజు, రాజేందర్, స్వామి, నారాయణ, శివయ్య, ఆనందం, మల్లేశం ఉన్నారు.

● ముస్తాబాద్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. వేడుకల్లో పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ సం దుపట్ల అంజిరెడ్డి, నాయకులు ఏనుగు విజయరామారావు, నర్సింహారెడ్డి, సర్వర్‌పాషా, రమేశ్‌రెడ్డి, సంతోష్‌రావు, కొమ్ము బాలయ్య, చెవుల మల్లేశ్, భరత్, నల్ల నర్సయ్య, అక్కరాజు శ్రీనివాస్, గాండ్ల సుమతి, దబ్బెడ రేణుక, చాడ శ్రీనివాస్, బొప్ప శ్రీధర్, కోల పరశురాములు గౌడ్, సావిత్రి, సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

● రుద్రంగిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేశారు. ఎంపీపీ గంగం స్వరూపారాణి–మహేశ్ వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. వేడుకల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, ఆలయ కమిటీ చెర్మన్ కొమురె శంకర్, నాయకులు కంటె రెడ్డి, మహ్మద్ జమీలాబేగం, గంగం మహేశ్, నరేశ్‌నాయక్, మాడిశెట్టి ఆనందం, కేసీరెడ్డి నర్సారెడ్డి, నాయిని రాజేశం, చెప్యాల గణేశ్, అంబటి గంగాధర్, తలారి నర్సయ్య, దుబ్బ రవి, ఉప్పులూటి గణేశ్, పూదరి శ్రీనివాస్, అల్లూరి లచ్చిరెడ్డి, పాల నర్సయ్య, సింగారపు గంగారెడ్డి, మోహన్, నరేశ్ ఉన్నారు.

● వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం, ఎదురుగట్లలోని వేంకటేశ్వర స్వామివారి ఆలయాల్లో బీఆర్ఎస్ నేతలు పూజలు చేసి.. కేక్ కట్ చేశారు. ఇక్కడ జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ, పార్టీ మండలాధ్యక్షుడు గొస్కుల రవి, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, నేతలు బూర బాబు, గడ్డం హన్మాండ్లు, వెల్మ బాల్‌రెడ్డి, తిరుపతి, వెంకటరమణ, మల్లేశం, సుమన్, తిరుపతి, లచ్చయ్య, బండారి శ్రీనివాస్, పరశురాం, పెండ్యాల శంకర్, నరేశ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజేశం, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, రాము, సందీప్‌రెడ్డి ఉన్నారు.

● ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో జడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. వేడుకల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు ఒగ్గు నర్సయ్య, గొట్టెపర్తి పరశురాం, నాయకులు మామిడి సంజీవ్, సాదుల్, చందన్, కేవీఎన్ రెడ్డి, పరశురాం, వెంకన్న, సలీం, ప్రశాంత్‌రెడ్డి, సూర్యాగౌడ్, శేఖర్, భూమయ్య, రవీందర్ ఉన్నారు.

● వీర్నపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వేడుకల్లో జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, మండల కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు దేవరాజు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు కళ, నాయకులు శ్రీరాంనాయక్, దినకర్, నాగరాజు, భగవంతం, రామస్వామి, దేవరాజు, శేఖర్, అజయ్, దేవేందర్, తదితలు ఉన్నారు.

● తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, నాయకులు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, పడిగెల రాజు, మాట్ల మధు, గనప శివజ్యోతి, ఏసీరెడ్డి రాంరెడ్డి, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, కందుకూరి రామాగౌడ్, కోడం సంధ్యారాణి, సద్ద రోజా, అడ్డగట్ల భాస్కర్, సిలువేరి నర్సయ్య, కందుకూరి రామాగౌడ్, నేరెళ్ల అనిల్‌గౌడ్, అబుబాకర్, ఆగంరావు, చిరంజీవి, కిష్టారెడ్డి, దుర్గాప్రసాద్, తిరుపతి, పరశురాములు, గనప మదన్, బుస్స స్వప్న, లింగం, రవి, బండి దేవేందర్‌యాదవ్, పరశురాములు, ఉన్నారు.

● చందుర్తిలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ బైరగోని లావణ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, ఏనుగుల శ్రీనివాస్, బత్తుల కమలాకర్, అశోక్ ఉన్నారు.

● కోనరావుపేటలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నేత కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, పరశురాములు ఉన్నారు.

వీర్నపల్లి/ముస్తాబాద్/కోనరావుపేట: కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

వేములవాడ రూరల్: అగ్రహారం హనుమాన్ ఆలయం వద్ద కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోయినపల్లి: మండల కేంద్రంలో కేట్ కట్ చేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

రుద్రంగి: కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొంటున్న జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు

సౌర ఫలకాల రూపకల్పనపై అవగాహన

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 17: వేములవాడ అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్, మెకానికల్ డిప్లోమా విద్యార్థులకు గ్రీన్ వియాన్ ఎనర్జీ టెక్నాలజీస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సౌర ఫలకాల రూపకల్పనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజగోపాల్ మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు సౌరశక్తి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సౌర విద్యుత్ మాత్రమే భవిష్యత్ తరాలకు విద్యుత్ అవసరాలను తీర్చుతుందని ఆయన చెప్పారు. అనంతరం సౌర పలకల తయారీపై అవగాహన కల్పించారు. ఇక్కడ గ్రీన్ వియాన్ ఎనర్జీ టెక్నాలజీ మేనేజర్ పురుషోత్తంచారి, ఎల్క్ట్రికల్ శాఖాధిపతి శ్రీదేవి, మెకానికల్ శాఖాధిపతి తారకృష్ణమనోహర్, తదితరులు ఉన్నారు.

స్వయం ఉపాధితో ముందుకుసాగాలి

గంభీరావుపేట, ఫిబ్రవరి 17: సహకార బ్యాంకు ద్వారా అందిస్తున్న రుణాలను యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. కొత్తపల్లికి చెందిన మేడ రాజశేఖర్‌కు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కారును శనివారం అందజేశారు. ఇక్కడ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మల్యాల రాజవీర్, సలహాదారు పురం సత్యంరావు, నాయకులు మేడ రవి, రాజు ఉన్నారు.

నిఘా వ్యవస్థను మరింత పటిష్టంచేయాలి

5కే రన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 17: జిల్లాలో ఇటీవల దొంగతనాలు జరుగుతున్నందున పెట్రోలింగ్, నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, మాట్లాడారు. జిల్లాలో చోటుచేసుకుంటున్న దొంగతనాలపై అధికారులు, సిబ్బంది దృష్టిసారించాలని సూచించారు. ఇక్కడ ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు ఉదయ్‌రెడ్డి, నాగేంద్రాచారి, మహేశ్‌బాబు, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

మార్చి 3న జిల్లా కేంద్రంలో 5కే రన్..

మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, ఈ మేరకు మార్చి 3న జిల్లా కేంద్రంలో 5కే రన్ చేపట్టినట్లు ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. ఈ క్రమంలో శనివారం పోలీస్ కార్యాలయంలో సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. 5కే రన్‌లో యువతీయువకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో (https//froms.gle/d7RmMcdcs N94eHfu6) వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే వాహనాలు నడపవద్దని ఎస్పీ సూచించారు. పోలీస్, రోడ్డు రవాణాశాఖ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయంలో రుద్రంగి మండలానికి చెందిన 50 యువతీయువకులకు డ్రైవింగ్ లర్నింగ్ అందజేశారు. డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికీ లైసెన్స్‌లు ఉండాలనే ఉద్దేశంతో లైసెన్స్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఇక్కడ ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు ఉదయ్‌రెడ్డి, నాగేంద్రాచారి, సీఐ కిరణ్‌కుమార్, ఎంవీఐ కిశోర్, ఎస్ఐ అశోక్ ఉన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో సేవాలాల్ జయంతిని బంజారా సేవాలాల్ మండలాధ్యక్షుడు భూక్యా దేవీలాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పాత బస్టాండ్ నుంచి ర్యాలీ తీసి బంజారా సంఘం స్థలంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు వెళ్లారు. అనంతరం భోగ్‌బండార్ చేపట్టారు. ఇక్కడ బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్, నేతలు అజ్మీరా తిరుపతినాయక్, పూణ్యానాయక్, అజ్మీరా రాజునాయక్, సీత్యానాయక్, ప్రభునాయక్ ఉన్నారు.

కోనరావుపేట, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ప్రధాన కూడలి నుంచి పురవీధుల గుండా ర్యాలీ చేసి సేవాలాల్ రాజ్‌మహారాజ్‌కు పూజలు చేశారు. సేవాలాల్ గిరిజనుల ఆరాధ్య దైవమని పేర్కొన్నారు. ఇక్కడ రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమార్ యాదవ్, రాష్ట్ర సమన్వయ కర్త రమేష్‌నాయక్, సిద్ జాదవ్, తదితరులు ఉన్నారు.

చెన్నమనేని జీవితం భావితరాలకు ఆదర్శం

శతజయంతి వేడుకల్లో వక్తలు

పోస్టల్ కవర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, ఎమ